ప్రజారోగ్య సంరక్షణే సురక్ష లక్ష్యం


టెక్కలి గ్రామసచివాలయం-4లో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, సర్పంచ్ సుజాత


నందిగాం: పెద్దబాణాపురంలో రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి


పలాస: తర్లాకోట వైద్య శిబిరం వద్ద క్యూలో జనం


కాశీబుగ్గ: పలాస మున్సిపాలిటీ పరిధి హడ్కో కాలనీ వైద్య శిబిరంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు తదితరులు

ప్రజారోగ్య సంరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయగా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. పౌష్టికాహార ప్రదర్శనలను నాయకులు సందర్శించారు.


సొంతబొమ్మాళి: గోవిందపురంలో రోగితో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి


కంచిలి: ముండ్ల గ్రామంలో వైద్య సేవల్ని పరిశీలిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి


ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురంలో వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్ప, జెడ్పీటీసీ నారాయణమ్మ


సోంపేట: జింకిభద్రలో రోగితో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్


కవిటి: శిలగాంలో వృద్ధుడికి మందుల జాబితాను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్


వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు


కోటబొమ్మాళి: తర్లిపేటలో మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణారావు


మందస: వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

క్లుప్తంగా

ప్రశాంతంగా మంత్ర పరీక్షలు


పరీక్షలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మి

మందస: విద్యార్థినుల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు మంత్ర పరీక్షలను భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి పర్యవేక్షణలో 6, 7 తరగతుల విద్యార్థినులకు ఇంగ్లిష్, మేథ్స్ సబ్జెక్టులో భయాన్ని పోగొట్టి, మెలకువలను తెలియజేసేందుకు ఈ పరీక్షలు దోహదపడతాయి. పి.దేవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు అసెస్‌మెంట్ నిర్వహించారు.

మార్కెట్‌కు అనుగుణంగా వస్తువుల ఉత్పత్తి


శిక్షణలో మహిళా రైతులు

టెక్కలి: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వస్తువులను ఉత్పత్తి చేసుకునే విధంగా ప్రణాళిక వేసుకోవాలని వైఎస్సార్ కాంతి పథం ఏపీఎం జి.నారాయణరావు అన్నారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలో సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా రైతు సంఘాల నిర్వాహకులతో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఒక కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలన్నారు. ఒకే ప్రాంతంలో భూమి ఉన్న వారంతా ఒక సంఘంగా ఏర్పాటు కావాలన్నారు. ఉత్పత్తిని కలిసికట్టుగా అమ్మకాలు చేయాలన్నారు.

ఐటీఐ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ


సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: ఐటీఐ విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సుల లెక్చరర్లు హెచ్.రాజశేఖర్, కె.అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక సర్వమంగళ ఐటీఐ విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.నారాయణరావు, సిబ్బంది బి.జనార్దనరావు, వై.ముకుందరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


లక్ష్మణరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఇటీవల అవార్డు అందుకున్న గొల్లపల్లి లక్ష్మణరావును పూండి–గోవిందపురంలోని వివేకానంద విద్యా సంస్థల డైరెక్టర్ పేరాడ సోమేశ్వరరావు, సిబ్బంది గురువారం సన్మానించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో లక్ష్మణరావు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. యూటీఎఫ్ నాయకులు మెట్ట మోహనరావు, ప్రిన్సిపాల్ డి.వనజనాభం, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ


ప్రింటర్‌ను అందజేస్తున్న దాతలు

కంచిలి: జాడుపూడి ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన రత్నాల నరేంద్ర, పలికల సన్యాసిరావు, పలికల కామరాజులు ప్రింటర్‌ను సమకూర్చారు. రూ. 15 వేల విలువ గల ప్రింటర్‌ను ప్రధానోపాధ్యాయుడు కోటిపల్లి అప్పన్నకి గురువారం అందజేశారు.

తక్షణసాయం అందజేత


పొందర హతికి సాయం అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 22వ వార్డుకు చెందిన పొందర దమయంతి ఇటీవల మరణించారు. ఈమె వైఎస్సార్ బీమా పాలసీదారు. దీంతో తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని ఆమె భర్త పొందర హతికి వార్డు ఇన్‌చార్జి లోకనాథ్ బెహారా గురువారం అందజేశారు. వెల్ఫేర్ కార్యదర్శి బాబూరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే గ్రామాభివృద్ధి

• సమన్వయకర్త దువ్వాడ వాణి


బ్రోచర్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. లింగాలవలస పంచాయతీ బలరాంపురం, ఏనేటిపేట, మెట్టపేట, రంగాపురం గ్రామాల్లో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో గ్రామాల్లో ప్రజలు అందుకున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ సుపరిపాలనలో భాగంగా ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు చేరువ చేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని మరళా గెలిపించుకునే విధంగా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, మోహన్, జి.కమలాకర్, ఆర్.శ్రీనివాస్, ఆర్.లక్ష్మీనారాయణ, ఎ.రాహుల్, బి.శ్రీను పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై సమగ్ర సర్వే


కార్యదర్శులతో మాట్లాడుతున్న సూర్యనారాయణ

కవిటి: గ్రామపంచాయతీల అభివృద్ధి సూచికలపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆదేశాల మేరకు పంచాయతీల్లో వివిధ అంశాలపై సమగ్ర సర్వేను చేయాలని సూచించారు. పేదరికం లేని జీవన ప్రమాణాల పెంపుదల, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం, బాలల పట్ల స్నేహపూర్వక వాతావరణ కల్పన, పరిశుభ్రమైన తాగునీటి వనరుల కల్పన, క్లీన్‌అండ్‌గ్రీన్ విలేజ్, స్వయంసమృద్ధితో కూడిన మౌలికసదుపాయాల కల్పన, గ్రామాల్లో సామాజిక భద్రత కల్పన, గ్రామస్థాయి సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన పంచాయతీపాలన తదితర అంశాలపై గ్రామస్థాయిలో సమగ్ర సర్వేచేయాలన్నారు.

అప్పలరాజు గెలుపు తథ్యం

• వైఎస్సార్‌సీపీ పలాస నాయకుల స్పష్టీకరణ


మాట్లాడుతున్న వెంకటరావు తదితరులు

కాశీబుగ్గ: ప్రజలందరికీ సంక్షేమాన్ని చేరువ చేసి అందరి మన్ననలు పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా గెలవడం ఎంత అవసరమో.. పలాస నియోజకవర్గంలో మంత్రి సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యేగా గెలవడం అంతే అవసరమని పలాస మండల వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. పురాతన తర్లాకోట సమీపంలో మండల పార్టీ అధ్యక్షుడు పైల వెంకటరావు (చిట్టి), పలువురు నాయకులు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరవై ఏళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని పలాస గడిచిన నాలుగున్నరేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని..దీనికి మంత్రి సీదిరి అప్పలరాజు కృషే కారణమన్నారు. వాటర్ గ్రిడ్, కిడ్నీ ఆస్పత్రి, డిగ్రీ కళాశాల, ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభం, జగనన్న కాలనీలు, రోడ్ల విస్తరణ, మున్సిపాలిటీని గ్రేడ్–2గా చేయడం. జంటపట్టణాలు విస్తరణ పనులు, మూడు యూపీహెచ్‌సీల ఏర్పాటు, పలాసను డివిజన్ కేంద్రం చేయడంలో అప్పలరాజు కృషి ఉందన్నారు. సుమారు రూ. రెండు వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను చూసిన ప్రజలు ఆయన్ని అధిక మెజారిటీతో గెలిపిస్తారన్నారు. చినంచల స్వతంత్ర ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి . దుర్యోధనావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం జగన్, పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడునై, తమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చుననే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీలో చేరినట్టు వెల్లడించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు రత్నాలు ధనరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తలగాన శ్రీరాములు, మండల సచివాలయాల కన్వీనర్ దువ్వాడ రవికుమార్, ప్రభుత్వ విప్ గొండు మోహనరావు, తర్లాకోట సర్పంచ్ కొర్ల సంతోష్‌కుమార్, నాయకులు చింతాడ మాధవరావు, సవర లక్ష్మణరావు, చిత్రంజన్ నాయక్ ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీ దాస్ తదితరులు

సోంపేట: పాఠశాలల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాల అప్‌గ్రేడ్ అయింది. దీంతో జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలసి ఉన్నత పాఠశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధన్యం ఇస్తున్నారన్నారు. ఉన్నత పాఠశాలగా అనుమతులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి, కృషి చేసిన నాయకులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు బి.వేణుగోపాలరావు, స్థానిక సర్పంచ్ తామాడ పద్మావతి, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, ఉప సర్పంచ్ సాహుకారి జానీ, పార్టీ నాయకులు చింత ప్రకాష్, కోటరాజు పాల్గొన్నారు.

ఎండిన పంటలను పరిశీలించాలని విజ్ఞప్తి

నందిగాం: కొండల ప్రాంతంలో నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి న్యాయం చేయాలని దిమ్మడిజోల రైతులు కోరారు. నందిగాం వ్యవసాయాధికారి శ్రీకాంత్ వర్మ దిమ్మడిజోలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, స్థానిక నాయకుడు కూర్మారావు ఆధ్వర్యంలో రైతులతో ఏవో సమావేశమయ్యారు. నీరులేక పంటలను నష్టపోతున్నామని.. వీటిని పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు కోరారు. అనంతరం పొలాలను ఏవో పరిశీలించారు.

ప్రగతికి పది సూత్రాలతో సత్ఫలితాలు


మాట్లాడుతున్న ఉమారాణి

కంచిలి: రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రగతికి పది సూత్రాలు పాటిస్తే చక్కని ఫలితాలు సాధ్యమవుతాయని వైఎస్సార్‌కేపీ ఏపీఎం పి.ఉమారాణి అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘ లీడర్లకు మూడు రోజులు ఇవ్వనున్న శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, పొదుపు చెల్లించాలన్నారు. మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

97 పాఠశాలలకు కొత్త వంటపాత్రలు


వంట పాత్రను పరిశీలిస్తున్న దేవదాస్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి

కంచిలి: మండలంలోని 97 పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వంటకు ఉపయోగించేందుకు కొత్త వంట పాత్రలు మండల విద్యా వనరుల కేంద్రానికి గురువారం చేరాయి. కేటగిరీల వారీగా పాఠశాలలను విభజించి వంట పాత్రలను పంపిణీ చేశారని ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్ తెలిపారు. కొత్త వంట పాత్రలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి , ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డిలు పరిశీలించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి



బహుమతులు అందజేస్తున్న వెంకటరమణారావు

కోటబొమ్మాళి: విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు అన్నారు. సెమ్స్ ఒలింపైడ్ సంస్థ పాఠశాలల విద్యార్థులకు ఇటీవల టాలెంట్‌టెస్టు నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో–1 ఎస్.అప్పలరాజు, సెమ్స్ ఒలింపైడ్ సంస్థ కోఆర్డినేటర్ ఎస్.బి.రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే భూసర్వే సాధ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: భూముల సర్వే రైతుల సహకారంతోనే సాధ్యమని తహసీల్దార్ బి.అప్పలస్వామి అన్నారు. మండల కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో 59 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటి వరకు 18 గ్రామాల్లో పూర్తిస్థాయిలో భూ సర్వే చేపట్టి 3,542 మంది రైతులకు భూ హక్కు పత్రాలు అందించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలంటే రైతులు సిబ్బందికి సహకరించాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్నివర్గాలకు మేలు


బ్రోచర్‌ను అందజేస్తున్న సమన్వయకర్త సాయిరాజ్

• ఇచ్ఛాపురం సమన్వయకర్త సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. టి.బరంపురం గ్రామ సచివాలయం పరిధి శాసనాం గ్రామంలో గురువారం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కారకులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాలా(లల్లూ), సీడాప్ చైర్మన్ ఎస్.శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావురెడ్డి, ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, సంతోష్ మండలా, ఎంపీటీసీ సభ్యురాలు సాడి కాంచన, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, తిప్పన ధనుంజయరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, రంగాల జానీ, ఇసురు యాదవరెడ్డి పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ పాతిర్ల రాజశుఖరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతతో మెలిగి అందించిన సేవలు ప్రతి విద్యార్థి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ పట్నాయక్, బి.మాధురీ, కె.సురేష్‌కుమార్, కె.సతీష్, బి.బాలకృష్ణలను దుశ్శాలువలతో సన్మానించారు. ఎంఈఓ కె.అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు మేరుగు సూర్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ బి.భగీరథ, హెచ్ఎం బి.గోవిందరావు, మంజరీ త్రిపాఠీ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

న్యాయవాదుల విధుల బహిష్కరణ


సోంపేట: నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

సోంపేట: కోర్టుల్లో పిటిషన్‌దారులు 20 రూపాయల స్టాంపు చెల్లించాలనే నిర్ణయంపై పునరాలోచించాలని బార్‌అసోసియేషన్ న్యాయవాదులు కోరారు. ఇదే డిమాండ్‌తో సోంపేట కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీర నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఉపాధ్యక్షుడు రమణా చౌదరి, న్యాయవాదులు శైలేంద్ర, పున్నయ్య, శిలగాన భాస్కరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి న్యాయవాదుల విధుల బహిష్కరణ

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయం పరిధిలోని న్యాయవాదులంతా శుక్రవారం నుంచి వారం రోజుల పాటు విధులను బహిష్కరించనున్నారు. ఈ విషయాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయవాదుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారించాలనే డిమాండ్‌తో విధులను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.

సంక్షేమాధికారులను నియమించాలి

టెక్కలి: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సంక్షేమాధికారులను నియమించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోత ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.హెచ్.రఘురాం కోరారు. టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి మండలాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను గురువారం సందర్శించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

14న కంచిలి మండల సర్వసభ్య సమావేశం

కంచిలి: కంచిలి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 14వ తేదీన ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించబోయే సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సభ్యులు హాజరు కావాలని కోరారు.

క్షతగాత్రుడుకి ఆర్థిక సాయం

టెక్కలి రూరల్: మండలంలోని ముఖలింగాపురం గ్రామానికి చెందిన కొసంటి సోమేశ్వరరావు చెట్టు పైనుంచి పడిపోవడంతో కాలు విరిగిపోయింది. ఇతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్టు తెలుసుకున్న నర్సింగపల్లికి చెందిన రాంబాబు చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఐదు వేల రూపాయలను బాధితుడుకి గురువారం అందజేశారు. ట్రస్టు ప్రతినిధి ఎన్ని షణ్ముఖరావు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప దీక్షలు


దీక్షలు చేపట్టిన అయ్యప్ప భక్తులు

కోటబొమ్మాళి: మండలంలోని శ్రీజగన్నాథపురం పంచాయతీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నూక సత్యరాజ్ ఆధ్వర్యంలో 25 మంది గురువారం అయ్యప్ప మాలలు ధరించి దీక్షలు చేపట్టారు. అందరూ బాగుండాలని స్వామికి పూజలు చేశారు.

నేడు బ్రాహ్మణతర్లాలో వైద్య శిబిరం

కాశీబుగ్గ: బ్రాహ్మణతర్లాలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు తెలిపారు.